RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 51 శనివారం 04 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

- రక్షణ శాఖ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మెమోరాండం
- తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్న పొన్నం
- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని కొన్ని రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అభ్యర్థించింది. ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అంశాలపై ఆయన ఒక మెమోరాండం సమర్పించారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన

- మిగతా 2 లో

## తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు




దసరా ముందు ఎంత పెరిగిందంటే

సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు

దసరాకు ముందు పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు

గత ఏడాదితో పోలిస్తే 3 రోజుల్లోనే 80 శాతం విక్రయాలు పెరుగుదల

## సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

- సందేశం పంపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం
- పాల్గొన్న ప్రముఖులు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, నాగార్జున వంటి ప్రముఖుల హాజరు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం
- సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ సందడిగా సాగింది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దసరా మరుసటి రోజు నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు.

**సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం పాల్గొన్న పలువురు ప్రముఖులు**

ఈ వేడుకలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీపీఐ నేత నారాయణసినీనటులు నాగార్జున, బ్రహ్మానందం పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం సాగింది. ఈ

- మిగతా 2 లో

## యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి

- ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్
- పాకిస్థానే కాల్పుల విరమణ కోరింది.. ట్రంప్ గొప్పలు చెప్పొద్దు
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ యుద్ధ విమానాలు కూల్చివేశామన్న ఏపీ సింగ్
- కాల్పుల విరమణ కోసం పాకిస్థానే తమను అభ్యర్థించిందని స్పష్టీకరణ
- డొనాల్డ్ ట్రంప్ వాదనలను తోసిపుచ్చిన ఎయిర్ చీఫ్
- పీఓకేలో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని వెల్లడి
- భారత్ విమానాలు కూలాయన్నది పాక్ ఆర్మీ దుష్ప్రచారమన్న ఏపీ సింగ్




ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ కోసం పాకిస్థానే భారత్‌ను అభ్యర్థించిందని, ఇందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం ఏమాత్రం లేదని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన అమెరికా తయారీ - మిగతా 2 లో

## కరూర్ తొక్కిసలాట ఘటన సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

- కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది
- రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది



కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ తొక్కిసలాట ఘటనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరును ఎందుకు చేర్చలేదంటూ దాఖలైన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తొక్కిసలాట జరిగిన తర్వాత టీవీకే నేతలందరూ ఘటనా స్థలం దగ్గర నుంచి వెళ్లిపోవడాన్ని - మిగతా 2 లో

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

దత్తాత్రేయ అంటే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తిగా తెలుసన్న కవిత

20 ఏళ్లుగా కుల, మతాలకు అతీతంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారన్న కవిత

దత్తన్న వద్దకు ఏదైనా పని కోసం వెళితే కచ్చితంగా పరిష్కారమయ్యేదని వ్యాఖ్య




## ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

- వారికి రూ.4 లక్షల పరిహారం
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్
- ప్రస్తుతం జిల్లాల్లో పరిస్థితులపై ఆరా



ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. - మిగతా 2 లో

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల పథకానికి కేబినెట్ ఆమోదం

- ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం
- అమరావతి అభివృద్ధి పనుల వేగవంతానికి ఎస్‌పీవీ ఏర్పాటు
- రాజధానిలో మిగిలిన భూముల సేకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- టెక్ హబ్‌ల ఏర్పాటుకు 'లిఫ్ట్' పాలసీకి అనుబంధ ప్రతిపాదనల ఆమోదం
- ఈ నెల 16న ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రులకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో కారవాన్ టూరిజం పథకానికి మంత్రివర్గం ఆమోదం
- "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు
- జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల సంక్షేమంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సుమారు 20 అజెండా అంశాలపై కేబినెట్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి మరింత ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక అండ**

రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలుస్తూ రూ. 15,000 ఆర్థిక సాయం అందించే పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గతంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందుల నుంచి డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ పథకాన్ని శనివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా 2 లో

## తిరుపతిలో హై అలర్ట్




- రైల్వే స్టేషన్, బస్టాండులో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- తిరుపతి నగరానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఈమెయిల్ ద్వారా నగరంలో బాంబులు పెట్టినట్టు హెచ్చరిక
- వెంటనే అప్రమత్తమైన జిల్లా పోలీసు యంత్రాంగం
- తిరుమల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు
- ప్రజలు భయపడొద్దని, వదంతులు నమ్మొద్దని ఎస్పీ భరోసా
- ఈమెయిల్ బెదిరింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు

# సంపాదకీయం

## ఇప్పటికీ వీడని సందేహాలు




బిహార్‌లో వివాదరహితంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొంది ంచాలన్న సదుద్దేశం ఎన్నికల సంఘానికి (ఈసీ)కి ఉందా? మంగళవారం విడుదల చేసిన బిహార్ ఓటర్ల తుది జాబితా గమనిస్తే ఈ విషయంలో ఎవరికైనా సంశయం కలుగుతుంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లని ఆ జాబితా ప్రకటిస్తోంది. వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట జూన్ 24న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించే నాటికి బిహార్ ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు.అంతకు ఆర్నెల్ల ముందు ప్రకటించిన ఆ జాబితాను కాదని మళ్లీ ఆదరా బాదరాగా ఈ సవరణ దేనికని విపక్షాలు ప్రశ్నించాయి. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, అటుపై జాబితాలోకి ఎక్కిన వారిని సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ రకాల పత్రాలు కోరటం కొత్తగా అమల్లోకి తెచ్చిన ప్రక్రియ సారాంశం. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకు ముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం... లేదా రెండూ సమర్పించాలి.జూలై 1, 1987 - డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు ఈ పత్రాలతో పాటు తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించిన వారు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లితండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. లేనట్టయితే జాబితాలో చోటుండబోదని ఈసీ ప్రకటించింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరకు ఆధార్‌ను చేర్చారు.ఆగస్టు 1న ప్రకటించిన తొలి ముసాయిదా జాబితా ఓటర్ల సంఖ్యను 7.24 కోట్లుగా ప్రకటించినప్పుడు విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఆధార్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న ధర్మాసనం సూచన అమలు చేసి తాజాగా ప్రకటించిన ముసాయిదాలో కూడా సంశయాలు తప్పలేదు. 2020 జూలైలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ - జనాభా జాతీయ కమిషన్ సంయుక్తంగా విడుదల చేసిన జనాభా అంచనా నివేదిక ప్రకారం బిహార్‌లో 18 ఏళ్లు, అంతకుపైబడి వయసున్న జనాభా 8.18 కోట్లు. తాజా ఓటర్ల జాబితా గమనిస్తే ఇందులో 76 లక్షలమంది ఓటర్లుగా నమోదు చేసుకోలేదనుకోవాలి. అయిదేళ్లనాటి కేంద్ర నివేదిక కేవలం అంచ నాయే అనుకున్నా తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలోని సంఖ్య దానికి దరిదాపు ల్లోనైనా ఉండొద్దా? ఈసీ తీరుపై సంశయాలు వ్యక్తం కావటానికి మరో కారణముంది. సెప్టెంబర్ 1న గడువు ముగిసే సమయానికి ఓటర్ల జాబితాలో చేర్చమంటూ తమకు 16.93 లక్షల దరఖాస్తులు అందాయని సంస్థ స్వయంగా ప్రకటించింది. ఇకపై దరఖాస్తులు స్వీకరించేది లేదని కూడా చెప్పింది. మరి 21.53 లక్షలమంది కొత్త ఓటర్లు చేరారని ఇప్పుడెలా ప్రకటించారు? సెప్టెంబర్ 1 తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారనుకోవాలా? రెండింటి మధ్యా వ్యత్యాసం ఏకంగా 4.60 లక్షలుంది. మరి సంశయాలు రావా? దీనిపై వివరణనివ్వొద్దా? ఆ సంగతలా ఉంచి తొలగించిన 47 లక్షలమందిలో ఏయే కారణాలతో ఎంతమందిని తొలగించారన్న డేటా లేదు. ఈసీ అనుమానించినట్టు వాస్తవంగా 'విదేశీయులు'గా ముద్రపడిన వారెందరు? 'అనర్హులైన ఓటర్లు'గా పరిగణించి 3.66 లక్షలమందిని తొలగించామన్నారు. వీరంతా 'విదేశీయులు' అనుకోవాలా? ఏ పత్రమూ దాఖలు చేయలేని వారి మాటేమిటి? ఇక మృతులు, శాశ్వతంగా వలసపోయినవారు,రెండుచోట్ల నమోదైనవారు ఎందరన్న వర్గీకరణ కూడా లేదు. జిల్లాలవారీ డేటా సైతం ఇవ్వలేదు. పట్నా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1.63 లక్షలు పెరిగిందని అక్కడి జిల్లా పాలనాయంత్రాంగం చెప్పింది. ఇతర జిల్లాల్లో తగ్గిందని చెప్పటం తప్ప వాటి వివరాలు లేవు.ఇది ఇక్కడితో ఆగిపోదు. తొలగించిన పేర్లు, కొత్తగా చేర్చిన పేర్లు విపక్షాలు జల్లెడపట్టి ఈసీ ప్రకటించిన తుది జాబితా దుమ్ము దులుపుతాయి. దేశమంతటా 'సర్' అమలు చేస్తామని సంబరంగా ప్రకటించటం కాదు... బిహార్‌లో తలెత్తుతున్న సందే హాలకు ఈసీ సమాధానం చెప్పాలి. పారదర్శకంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఈవీఎంలపై వచ్చిన సంశయాలను ఇంతవరకూ ఈసీ నివృత్తి చేయలేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచడానికి ఏం చేయబోతున్నారో చెప్పిందీ లేదు. ఈ దశలో ఈసీ చిత్తశుద్ధిని పార్టీలైనా, ప్రజానీకమైనా నమ్మగలరా?


## తిరుపతిని పేల్చేస్తామంటూ ఈమెయిల్

**మొదటిపేజీ తరువాయి** - ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. నగరాన్ని బాంబులతో పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్పందిస్తూ, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దని భరోసా ఇచ్చారు.ఈమెయిల్ బెదిరింపు విషయం తెలియగానే జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్టు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. కేవలం తిరుపతిలోనే కాకుండా, తిరుమల మరియు శ్రీకాళహస్తి వంటి ఇతర ప్రధాన పుణ్యక్షేత్రాల్లోనూ బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పలు రాష్ట్రాల్లో ఇలాంటి బెదిరింపులు వస్తున్నాయి. అదే తరహాలో తిరుపతి జిల్లాకు కూడా బెదిరింపు వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకావద్దు. అనవసరమైన అపోహలను, ఊహాగానాలను నమ్మవద్దు," అని స్పష్టం చేశారు. పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఆయన వివరించారు.నేడు చెన్నైలోని సీఎం స్టాలిన్, నటి త్రిష నివాసాలకు కూడా బాంబు బెదిరింపులు రావడం తెలిసిందే.

## రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

**మొదటిపేజీ తరువాయి** - వినతిపత్రాన్ని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారు. అదేవిధంగా, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బకాయిలను సకాలంలో విడుదల చేయడం ద్వారా రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య పాలన మరియు స్థానిక ప్రాతినిథ్యం దృష్ట్యా ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసిన వినతి పత్రంలో పొన్నం ప్రభాకర్ కోరారు. వినతి పత్రాన్ని పరిశీలించి కేంద్ర మంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన మద్యం విక్రయాలు




**మొదటిపేజీ తరువాయి** - తెలంగాణ రాష్ట్రంలో గత నెలలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రూ. 3,046 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. దసరా పండుగకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే విక్రయాలు అధికంగా నమోదయ్యాయి.సెప్టెంబర్ 29న రూ. 278 కోట్లు, 30న రూ. 333 కోట్లు, అక్టోబర్ 1న రూ. 86.23 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే 60 నుంచి 80 శాతం అధికంగా అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు.ఈ ఏడాది ఇప్పటి వరకు తెలంగాణ వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోల్చితే మద్యం విక్రయాలు 7 శాతానికి పైగా పెరిగాయని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేల పథకానికి కేబినెట్ ఆమోదం



**మొదటిపేజీ తరువాయి** - లాంఛనంగా ప్రారంభించనున్నారు. "ప్రతి వర్గాన్ని ఆదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సాయం వారి జీవనోపాధికి భరోసా ఇస్తుంది" అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది డ్రైవర్లు లబ్ధి పొందనున్నారు.

**అమరావతి నిర్మాణానికి కీలక అడుగులు**

రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు కేబినెట్ రెండు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. మొదటిది, అమరావతిలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఎస్‌పీవీ ద్వారా నిధుల సమీకరణ, పనుల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. "అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలంటే ఎస్‌పీవీ ఏర్పాటు ఎంతో అవసరం. ఇది పనుల్లో వేగాన్ని, పారదర్శకతను పెంచుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో పాటు, ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాని మిగిలిన భూములను భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**టెక్నాలజీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్)' పాలసీ 2024-29కి సంబంధించిన అనుబంధ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ఇది ఐటీ, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటకాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు 'కారవాన్ టూరిజం' పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**ప్రధాని పర్యటన, ఇతర నిర్ణయాలు**


ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై కూడా కేబినెట్ భేటీలో చర్చించారు. కర్నూలులో జరగనున్న ఎన్‌డీఏ ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా అవగాహన సభలు నిర్వహించాలని మంత్రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో పాటు జలవనరుల శాఖ పరిధిలోని పలు పనులకు, అమృత్ 2.0 పథకం కింద 20 మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలన్నీ 'సూపర్ సిక్స్' హామీల అమలులో భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు ఆరా

**మొదటిపేజీ తరువాయి** -

ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని సీఎంకు వివరించారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఈ రోజు సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.విద్యుత్ శాఖకు రూ.9 లక్షల ఆస్తి నష్టం: శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు రూ.9 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈలు శ్రీనివాస్, రవికుమార్ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో 11 పెద్ద విద్యుత్ స్తంభాలు, 7 చిన్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఎక్కడికక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయని తెలిపారు. 2 రోజుల నుంచి రాత్రి, పగలు పని చేస్తూ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ముంపునకు గురైన పంట పొలాలు: అదే విధంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార నదీ ఉద్ధృతంగా ప్రవహించడంతో 2 మండలాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నది ఉద్ధృతిని ఆముదాలవలస ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. వరద ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ఆమదాసలవలస నిర్వాసిత ప్రాంతానికి తరలిస్తామని గ్రామస్థులకు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో పెద్ద మాలపేట, అగ్రహారం, ఎరగాం, పాతపాడు, చిన్న కాకితాపల్లి, పెద్ద సబలాపురం వద్ద వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి.

## యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలి



**మొదటిపేజీ తరువాయి** - ఎఫ్-16, చైనా తయారీ జె-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ తెలిపారు. ఈ చర్యలో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ధ్వంసం చేశామని అన్నారు. భారత సైనిక శక్తిని, కచ్చితత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ఆయన వ్యాఖ్యాని ంచారు.ఈ ఆపరేషన్‌లో భారత విమానాలు ధ్వంసమయ్యాయంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. అది కేవలం పాకిస్థాన్ పౌరులను తప్పుదోవ పట్టించేందుకు పాక్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారం అని కొట్టిపారేశారు. "మేం 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించాం. ఆ తర్వాత వారే (పాకిస్థాన్) కాల్పుల విరమణ కోసం అడిగారు" అని ఏపీ సింగ్ వివరించారు. దాదాపు 100 గంటల పాటు సాగిన ఈ ఘర్షణలో పాక్ క్షిపణులు, డ్రోన్లను మన గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు.భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఘనత తనదేనని, వాణిజ్యపరమైన ఒత్తిళ్లతో తానే దీనిని సాధించానని ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాయుసేన చీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే సమయంలో, భవిష్యత్ యుద్ధాల స్వరూపంపై కూడా ఆయన హెచ్చరించారు. "తదుపరి యుద్ధం గతంలో జరిగిన వాటికి భిన్నంగా ఉంటుంది. మనం ఇప్పటి నుంచే భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. గత నెలలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు భవిష్యత్ యుద్ధాలను నిర్దేశిస్తాయని చెప్పిన విషయం తెలిసిందే.

## సందడిగా అలయ్ బలయ్ కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి** - సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశం :** ఈ వేడుకకు హాజరుకావాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్మును దత్తాత్రేయ ఆహ్వానించారు. ఇతర షెడ్యూల్ కారణాలతో రాష్ట్రపతి ఈ వేడుకకు హాజరు కాలేక పోయినా సందేశం పంపారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించను న్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి అలయ్ బలయ్ పండుగను ప్రారంభించిన బండారు దత్తాత్రేయకు, తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశం పంపారు."ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తుంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను "అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు.కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళు న్నామని అన్నారు. అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమని తెలిపారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు."చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అంతా ఒక్కటే అనే భావనతో అందరూ కలిసి ముందుకు వెళ్తుంటారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం మహదానందంగా ఉంది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు అభినందనలు".

**ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతకు ఉపయోగపడతాయి :** ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందరినీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు.దత్తాత్రేయ అజాత శత్రువు : పండుగల సీజన్‌లో ప్రధాని మోదీ మరో పండుగ ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జీఎస్టీ తగ్గించి ప్రజలకు అతి పెద్ద పండుగ ఇచ్చారన్నారు. జీఎస్టీ తగ్గించి నిజమైన అలయ్ బలయ్ మోదీ కల్పించారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ప్రేమిస్తారని కొనియాడారు. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని ఆయన చెప్పారు.20 ఏళ్లుగా నిర్వహించడం గొప్ప విషయం : ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని చాలా కొత్తగా ఉందని ప్రముఖ సినీనటుడు నాగార్జున చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు."2005 నుంచి ఇప్పటివరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడం బాగుంది. ఇలాంటి కార్యక్రమాలు మాకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుంది. దత్తాత్రేయతో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది, ఈ కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది."

**పరస్పరం గౌరవించుకోవడం అవసరం :** అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమని అన్నారు.అలయ్ బలయ్‌లో అదిరిపోయే వంటకాలు : కార్యక్రమానికి హాజరైన అతిథులకు భోజనంలో తెలంగాణ స్పెషల్స్ వడ్డించారు. జొన్న రొట్టెలు, మక్కగారెలు, మాంసం కూర, తలకాయ, బోటి, కోడిపులుసు, చికెన్ ఫ్రై, పొట్టురొయ్యలు, బగారా, మటన్ బిర్యానీ, చికెన్ బిర్యాని, చేపల పులుసు, సర్వపిండి, డబల్ రోటీ, ముంత శనగలు, గుడాలు, బొబ్బర్లు, మురుమురాలు, అటుకులు, చుడువా, గరంగరం మసాలాలు, సకినాలు, గారెలు వంటి అనేక తెలంగాణ వంటకాలు అతిథులకు ఆత్మీయతతో వడ్డించారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన సిట్ విచారణకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

**మొదటిపేజీ తరువాయి** - మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ప్రమాదాన్ని పట్టించుకోకుండా పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడం, వాళ్ల ఆలోచనా ధోరణిని తెలియజేస్తోందని కఠినంగా వ్యాఖ్యానించింది.

**విజయ్ పట్ల అంత ఉదాసీనత ఎందుకు?**

కరూర్ తొక్కిసలాటలో 41 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం విజయ్ పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తోందని న్యాయస్థానం మండిపడింది. 'కరూర్‌లో ఏం జరిగిందో ప్రపంచమంతా చూసింది. ఎక్కువ సంఖ్యలో వచ్చే ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత లేదా?' అని హైకోర్టు కార్యక్రమ నిర్వాహకులను, పోలీసులను ప్రశ్నించింది. ఇంత దారుణం జరిగిన తర్వాత కూడా మేం కళ్లు మూసుకుని ఉండలేమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మరోవైపు టీవీకే నాయకులు బుస్సీ ఆనంద్, సీటీఆర్ నిర్మల్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆదేశాలను రిజర్వ్ చేసినట్లు మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ తెలిపారు.

**బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు**

తొక్కిసలాట ఘటనపై దాఖలైన పలు పిటిషన్లను విచారించిన మద్రాసు హైకోర్టు తమిళనాడులో బహిరంగ సభలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్లు, జాతీయ రహదారులపై బహిరంగ సమావేశాలు సహా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు (ఎస్ఓపీ) రూపొందించే వరకు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కేటాయించిన ప్రదేశాలు మినహా జాతీయ రహదారులపై భేటీలకు అనుమతించబోమని తేల్చిచెప్పింది.

**సీబీఐ దర్యాప్తునకు నో**

మరోవైపు తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉందని గుర్తుచేసింది. ఇప్పుడే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని హితవు పలికింది. విచారణ సందర్భంగా రాజకీయ పార్టీలకు మద్రాస్ హైకోర్టు కీలక సూచనలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు, నిష్క్రమణ మార్గాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. ప్రజల ప్రాణాల రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు వెల్లడించింది. తొక్కిసలాటపై ఇటీవల విజయ్ ఓ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో తనను ఏదైనా చేయండి కానీ, ప్రజల జోలికి వెళ్లొద్దంటూ సీఎం స్టాలిన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార డీఎంకే పార్టీ చాలా తీవ్రంగా స్పందించింది. సినిమాల్లోగానే నిజ జీవితంలో కూడా విజయ్ నటన పూర్తిగా విఫలమైందని తమ పార్టీకి చెందిన వార్తా పత్రిక సంపాదకీయంలో విమర్శలు గుప్పించింది. బాధిత కుటుం బాలకు తమ డీఎంకే ప్రభుత్వం ఇప్పటికే పరిహారం చెల్లించిందని, కానీ నటుడు విజయ్ ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వక పోవడాన్ని తప్పుపట్టింది. తనను అరెస్టు చేయాలంటూ సవాలు విసు రుతూ, 41 మంది అమాయక ప్రజలు మరణించిన అంశాన్ని దారి మళ్లించేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారని డీఎంకే ఆరోపిం చింది. తొలుత డిసెంబరు 13న షెడ్యూల్ చేసిన పర్యటనను ముందుకు జరపడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తంచేసింది.

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కవిత



**మొదటిపేజీ తరువాయి** - బండారు దత్తాత్రేయ అంటే బీజేపీ నాయకుడిగానో, గవర్నర్‌గానో కాకుండా పదిమందిని కలుపుకుని పోయే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అలయ్-బలయ్' కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ, 20 ఏళ్లుగా దత్తాత్రేయ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.దత్తాత్రేయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆయన కుమార్తె విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. తాను రాజకీ యాల్లో ఎదుగుతున్న క్రమంలో దత్తాత్రేయ గురించి చాలామంది తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఏదైనా పని కోసం దత్తన్న వద్దకు వెళితే వారి సమస్య కచ్చితంగా పరిష్కారమయ్యేదని అన్నారు.పండుగ అంటేనే పదిమంది కలవడమని, పండుగ అంటే పదిమందితో ఆనందాన్ని పంచుకో వడమని కవిత అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఇలాంటి వేదికను ఇరవై సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని కవిత అన్నారు. విజయ లక్ష్మి కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

## 5న ముదిరాజ్ మహాసభ లో అలయ్ బలయ్



**బన్సీలాల్ పేట్, అక్టోబర్ 3 :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నవాడ ముత్తయ్య ముదిరాజ్ జయంతి, 93వ దసరా సమ్మేళనం, అలయ్ బలయ్, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, ముదిరాజ్ యువతీయువకుల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్ల సదానంద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం విలేకరుల సమావేశంలో మహాసభ నాయకులు మాట్లాడారు. సికింద్రాబాద్ లోని బోయిగూడలో ఉన్న ముదిరాజ్ భవన్ లో ఆదివారం అక్టోబర్ 5న ఉదయం 10 గంటలకు జరిగే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవుతారని తెలిపారు. ముదిరాజ్ బంధువులు తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు జీ . ఆంజనేయులు, దివాకర్, ఎం.శ్రీనివాస్, టి.సురేందర్, టి. శ్రీకాంత్, కే. మన్మోహన్, రాజేంద్రప్రసాద్, శ్రీను, నరసింహ పాల్గొన్నారు.

## పూనుగొండ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పెనుక సారక్క?!



**గంగారం తెలంగాణ సేన మహబూబాబాద్ జిల్లా :** గంగారం మండలం పూనుగొండ్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పెనక సారక్క. వీరు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలుగా కొనసాగుతున్నారు గతంలో ఎంపీపీ అవకాశం వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఎంపీపీ స్థానాన్ని త్యాగం చేశారు ఇప్పుడు కచ్చితంగా పోనుగొండ్ల ఎంపీటీసీ అభ్యర్థిగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానంలో ఎంపీటీసీ స్థానాలు గెలిపించుకుంటాం ఎంపీపీ పీఠాన్ని దక్కించుకుంటాం అని అన్నారు.

## భర్త చేతిలో భార్య దారుణ హత్య



**మహబుబాబాద్ జిల్లా నెల్లికుదురు తెలంగాణ సేన ఆంక్టోబర్ 3** : భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైంది నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం భర్త చీకటి నరేష్ కు భార్య స్వప్న (35) తరచూ గొడవలు జరుగుతుండడంతో భర్త నరేష్ క్షణికావేశంలో గొడ్డలితో స్వప్న మేడం భాగాల వేటు వేయడంతో ఆమె ఎక్కడికక్కడే మృతి చెందింది సమాచారం అందుకున్న పోలీసులు చేరుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు స్వప్న మృతదేహాన్ని మహబూబాద్ ఏరియా హాస్పిటల్ కు పోస్టుమార్టం కోసం తీసుకెళ్లడం జరిగింది.

## ఆందోల్ మాజీ ఎమ్మెల్యే కి దసరా పండగ అలాయ బలాయ శుభాకాంక్షలు



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల కేంద్రంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కి దసరా పండగ అలాయ బలాయ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతరి శశి కుమార్, సీనియర్ నాయకుడు బండారి, మాజీ ఉపసర్పంచ్ గడిల రమేష్, బండారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ వేడుకలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పీర్లపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

### విచారణ జరిపిన గజ్వేల్ ఏసిపి నరసింహులు



**తెలంగాణ సేన న్యూస్ :** జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం 6 గంటల సమ యంలో పీర్లపల్లి గ్రామానికి చెందిన దేవి మహిపాల్ అనే వ్యక్తి గొర్రెలు మేపుతుండగా పాత భూవివాదాలు మనసులో పెట్టుకున్న జగదేవ్పూర్ కు చెందిన బచ్చలి ఎల్లయ్య, మహేష్, మల్లయ్యలు కర్రతో దేవీ మహిపాల్ పై దాడి చేసి కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయగా నిందితులపై ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టం నమోదు చేసిన జగదేవ్పూర్ పోలీసులు శుక్రవారం విచారణ నిమిత్తం సంఘటనా స్థలానికి వచ్చిన గజ్వేల్ ఏసిపి నరసింహులు జగదేవపూర్ ఎస్సై కృష్ణారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న డీఈఓ



**బాసర, అక్టోబర్ 03:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ) దర్శనం భోజన్న శుక్రవారం బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్, నాగ భూషణ పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు తదితరులు ఉన్నారు.

## అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి



**హైదరాబాద్ , తెలంగాణ సేన న్యూస్ :** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దసరా పండుగ సందర్భంగా అలై బలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో. మాజీ హర్యానా గవర్నర్, అలై బలై ఫౌండేషన్ చైర్మన్ బండారు విజయలక్ష్మి ఈ కార్యక్రమానికి ప్రధాన ఆతిథ్యంగా హాజరై పాల్గొన్న వారందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికీ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసిన బండారు దత్తాత్రేయ ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అలై బలై ఉత్సవం ప్రతి సంవత్సరం సామాజిక సమైక్యతకు, సాంప్రదాయ విలువల పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించబడుతుందని . దసరా పండుగ చెడుపై మంచి విజయాన్ని సూచించడమే కాకుండా సమాజంలో ఐక్యత, స్నేహ సంబంధాలు పెంపొందిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ భువనగిరి వాణిజ్య విభాగం అధ్యక్షులు కుకుటపు చంద్ర శేఖర్,నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, ఇస్తారి, ఉపేందర్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు బాసటగా నిలిచిన స్వచ్ఛంద సంస్థలు

### కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద అండర్ ది స్టార్స్ కార్యక్రమం




**కాచిగూడ, అక్టోబర్ 3 :** జాయ్ ఆఫ్ గివింగ్ లో భాగంగా కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా నిరాశ్రయుల కోసం క్యాంపెయిన్ ఫర్ సిటిజన్స్ షెల్టర్స్, నిరాశ్రయ శ్రామిక సంఘటన్ , బాల్యమిత్ర నెట్‌వర్క్, పీపుల్స్ కలెక్టివ్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ రాత్రి తొమ్మిది గంటల నుంచి 2వ తేదీ తెల్లవారు జాము అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు ప్రతీ లక్ష మంది జనాభాకు ఒక నిరాశ్రయ షెల్టర్ ఉండాలని, కోటిన్నర జనాభా కలిగిన హైద్రాబాద్ నగరంలో కేవలం 13 మాత్రమే ఉన్నాయని అన్నారు. అనేక కారణాలతో ఇల్లు విడిచి వచ్చి రోడ్లపై ఉంటున్న నిరాశ్రయులకు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంటుందని, వారికి వసతి, ఆహారం, వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. GHMC పరిధిలో నిరాశ్రయ షెల్టర్ హోమ్ ల సంఖ్య పెంచాలని, ప్రస్తుతం నడుస్తున్న షెల్టర్ నిర్వహణ వ్యయం పెంచాలని, రోడ్లపై నిరాశ్రయులు లేకుండా, స్వచ్ఛంద సంస్థల సహకారంతో తగిన చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పలువురు నిరాశ్రయులు తమ అనుభవాలను వివరించారు. ఎండా, వాన, చలి, దుర్గంధంతో రోడ్ల పక్కన ఉంటున్న తమను దొంగలుగా భావిస్తున్నారని, అనారోగ్యానికి గురైతే పట్టించుకునే వారే లేరని, పోలీసుల వేధింపులు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరాశ్రయుల కోసం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆహారం, దుస్తులను అందజేశారు. వారితో కలిసి బతుకమ్మ ఆడారు. నగరంలో ఎక్కడెక్కడ నిరాశ్రయ షెల్టర్ హోమ్ లు అందుబాటులో ఉన్నాయో సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరా, జయశ్రీ, అంబికా , అనురాధ, వెంకట్ రెడ్డి, ఆరుణ్మయి, రామంజి, రేణుక,రాము, ఫిరోజ్ , సాగర్ తదితరులు పాల్గొన్నారు

# దసరా పండుగ సందర్భంగా బాకీ కార్డ్ విడుదల చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** రెండు రోజులపాటు బాకీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో ఆరూ గ్యారెంటీలు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి తన మేనిఫెస్టోలో పెట్టి 700 రోజులు గడిచిన ఇప్పటివరకు సంపూర్ణంగా ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు బాకీ పడింది. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసినా కాంగ్రెస్ పార్టీ.. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు.. సరైన సమయంలో రైతులకు యూరియా అందక పంటల దిగుబడి తగ్గి రైతులు పంట నష్టపోవడం జరిగింది.. పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎకరాకు 25000 ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఎలాంటి చరణం లేకపోవడం దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను అమలు చేయని హామీలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేయాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు..నియోజకవర్గంలోని మున్సిపాలిటీ మరియు అన్ని మండల కేంద్రాలలో గ్రామాల్లో వార్డుల వారిగా ప్రతి నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి బాఖీ కార్డ్స్ ని పంపిణీ చేస్తూ విధిగా సెల్ఫీలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు కోసం వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బాకీ కార్డు చూపించి, హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయవలసిందిగా కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాకీ కార్డ్స్ ను బ్రహ్మాస్త్రంగా ఉపయోగించి కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.

# ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

- స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం గా ఉండాలి
- బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారూ
- వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు
- లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయింది
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశాం
- ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన** :ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్య త నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళు ్తందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళ వలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

### అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు,కన్నుల పండువగా శోభాయాత్ర





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 03 :** హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే,ఈసంవత్సరం కూడా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టా చెయ్యడం జరిగింది.దుర్గాదేవి తొమ్మిది అవతారాలు : శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, మరియు సిద్ధిదాత్రి. నవరాత్రి పండుగలో ఈ తొమ్మిది రూపాలను భక్తితో పూజించారు.తొమ్మిది రోజులు ఉదయం,సాయంత్రం ఘనమైన పూజలందుకున్న దుర్గాదేవికి భక్తులు ఘనంగా శుక్రవారం వీడ్కోలు పలికారు.రంగు రంగుల కాగితాలు,పూలు,అలంకరించిన వాహనంలో దుర్గామాతకు కన్నుల పండుగగా శోభయాత్ర నిర్వహించారు.దారి పొడవునా డప్పు చప్పుళ్లు, నృత్యాల హోరీరుతో వైభవంగా సాగిన దుర్గామాత నిమజ్జనంలో అడుగడుగునా దుర్గాదేవికి భక్తులు నీరాజనం పలికారు. జై భవాని జై జై భవాని...అంటూ భక్తులు,నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సులు,ప్రత్యేక డీజే చప్పుల్లతో పాటు అతివల కోలాటం,చిన్నారుల కేరింతల నడుమ దుర్గామాతను చెరువులో నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు,యువకులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గామాత శోభాయాత్ర









**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 03 (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో సర్వేల్ గ్రామంలో ఒకటో వార్డ్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం దగ్గర ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో పదకొండు రోజులు ఎంతో నిష్టగా పూజలు అందుకుంటున్నటువంటి శ్రీశ్రీశ్రీ దుర్గామాత ఈరోజు నిమజ్జనానికై బయలుదేరుతున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కట్టేల యాదయ్య కరీం - ప్రేమలత దంపతులు కు అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి చీరను అందించిన కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు టీవీ, వార్త నివేదన రిపోర్టర్ కుర్మతి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నలపరాజు పద్మ స్వామి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిలక రాజు రాజు, కాంగ్రెస్ పార్టీ యువ కిశోరం వెనుముల శంకర్ రెడ్డి, చల్లమల్ల యువసేన మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీరామోజు హరి, సుక్క నర్సింహ్మా, పంది స్వామి, పంది రాజు, కట్టేల కృష్ణ, కట్టేల ప్రవీణ్, పంది లింగస్వామి, పంది నాగేష్, పంది శివాజీ, వడ్డేపల్లి నాగరాజు, వడ్డేపల్లి పవన్, కత్తుల నాని, శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత గ్రామం మల్కపేటలో దసరా వేడుకలో చల్మెడ...

## డప్పు చప్పుడులతో గ్రామస్తులతో ఊరేగింపుగా గ్రామదేవతలకు పూజలు

**కోనరావుపేట, అక్టోబర్ 3 (తెలంగాణ సేన) :** కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గురువారం దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. సొంత గ్రామమైన మల్కపేటకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై గ్రామస్తులతో కలిసి దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పుడులతో గ్రామ దేవతలకు ఊరేగింపుగా వెళ్ళి మొక్కులు చెల్లించుకుని, ఆయుధ పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమితో ప్రతి ఒక్కరికి విజయం చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ వేడుకలో కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు అరె మహేందర్, జవ్వాజి అంజయ్య, దేవయ్య, కట్ల బీరయ్య, ఉత్తం శ్రీనివాస్, సింగటి బీరయ్య, ఎదురుగట్ల అంజయ్య, రాజు, బొల్లారం తిరుపతి, సాకాలి బాలయ్య, లక్ష్మీపతి, చారి, శేఖర్, మల్లేశం, నాగరాజు, గణేష్, ఆదర్శ్, రాజు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# రుద్రంగి మండల కేంద్రంలో దసరా వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

పుట్టిన మట్టిలో పండుగ పరవశం

గ్రామస్థులతో కలిసి దసరా ఉత్సవాలను తిలకించిన విప్










**రుద్రంగి, అక్టోబర్ 3 (తెలంగాణ సేన) :** రుద్రంగి తన సొంత గ్రామమైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గ్రామస్థులకు బంగారం(జమ్మి)ఇచ్చి ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ వారి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు..శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణంలో షమి పూజలో పాల్గొని గ్రామస్థులతో కలిసి దసరా ఉత్సవాలను తిలకించారు..గ్రామస్తులకు ప్రభుత్వ విప్ బంగారం (జమ్మి) అందజేసి ఆత్మీయ ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు..

# గజ్వేల్ లో త్వరలో అంత్యేష్టి ఏర్పాటు

## ఎన్ సీ సంతోష్



**సిద్దిపేట** జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ గజ్వేల్ లో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని వారు దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కార్యక్రమాలు జరుపుకోవడానికి ఇబ్బందిగా మారిన ప్రస్తుత తరుణంలో ఒక రెండు గదుల ఇల్లు అంత్యక్రియ కార్యక్రమాలు జరుపుకోవాడానికి ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా త్వరలో వైశ్య సంఘం సహకారంతో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు స్థలం సేకరణ జరుగుతుందని త్వరలో భవనం నిర్మాణం పూర్తి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, అత్తెల్లి నాగేంద్రం ,కొమరవెల్లి ప్రవీణ్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్తునూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేందర్ రెడ్డి,దయానంద రెడ్డి, ఉన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ఏం డీ అన్వర్



**సిద్దిపేట** జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి కర్కపట్ల గ్రామానికి చెందిన ఎం డి అన్వర్ పది వేల రూపాయిలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి కుల మతాలకు అతీతంగా విరాళం అందజేసిన ఎం డి అన్వర్ కు ధన్యవాదాలు తెలిపారు అలాగే దేవాలయ నిర్మాణానికి ఎవరైనా దాతలు ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు రాళ్ల బండి బాలకృష్ణ, నర్సింలు, మధు, ఆలయ కమిటీ సభ్యులు రామస్వామి,శేఖర్,బాలచారి,వేణు,సాయి, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళులు





**వేములవాడ, అక్టోబర్ 3 (తెలంగాణ సేన) :** వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి పూల మాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతు గాంధీ సేవలు ఎనలేనివి జాతిపిత అహింస వాదంతో దేశానికి స్వతంత్రం తెచ్చిన నేత అని అన్నారు రెండో ప్రధానిగా దేశానికి సేవలందించిన లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు మరువలేనివి అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గాంధీ జీ లాల్ బహదూర్ శాస్త్రి కలలుగన్న దేశాన్ని తయారు చేసేందుకు బిజెపి ప్రభుత్వం లో మోదీ గారు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ కటకం శ్రీనివాస్ పిన్నింటి హనుమాన్లు గుంటి కనకయ్య అన్నం నరసయ్య జగ్గాజీ రాజశేఖర్ బచ్చు వంశీ డాక్టర్ వెంకన్న బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సింగర్ గావ్ వాగులో మునిగి ఒకరు మృతి



**తానూర్:అక్టోబర్ 02:తెలంగాణ సేన న్యూస్ :** తానూర్ :మండలం సింగంగావ్ వాగులో మునిగి తానూర్ గ్రామానికి చెందిన డి. సాయినాథ్ (40) మృతి చెందారు. చేపలు, పీతలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన స్థానికంగా విషాదం నింపింది.

# రేషన్ బియ్యం సంచుల్లో ఇద్దామంటే కోడ్ అడ్డం

## -రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేతి సంచులు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం

## రాష్ట్ర స్థాయి నుంచి మండలాల స్టాక్ పాయింట్‌లకు చేరుకున్న సంచులు

## - స్థానిక ఎన్నికల నేపథ్యంలో పంపిణీ నిలిపి వేసిన అధికారులు

**కబురు న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తరువాత రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. గత 5 నెలలుగా లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా సన్న బియ్యాన్ని ప్రభుత్వమే సంచుల్లో ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6కిలోలు అందిస్తున్నారు. ఇక నుంచి బియ్యంతో పాటు చేతి సంచులను కూడా ఇవ్వాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.ఒస్థానిక ఎన్నికల షెడ్యూల్ విడదలతో : ఈ మేరకు కార్డుల సంఖ్యకు అనుగుణంగా సంచులను ఆయా జిల్లా కేంద్రాలకు వీటిని పంపిణీ చేసింది. దీనికోసం అక్టోబరు నెల బియ్యం పంపిణీ నుంచి ఈ సంచులు కార్డుదారులకు అందజేయాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడదల కావడంతో అధికారులు ఈ సంచి పంపిణీని వాయిదా వేశారు.

ఆరు కిలోల బియ్యం పట్టే విధంగా : రేషన్ దుకాణాల ద్వారా అందించే ఈ సంచిలో ఆరు కిలోల బియ్యం పట్టే విధంగా తయారు చేశారు. ఈ సంచులు ఇప్పటికే రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఈ సంచులను సివిల్ సప్లయ్ అధికారులు ఆయా మండలాల స్టాక్ పాయింట్?లకు పంపించారు. కానీ ఈ 4 రోజుల క్రితమే రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఈ ప్రకటనతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. కోడ్ నిబంధనలు తప్పని సరిగా పాటించాల్సి ఉన్నందున రేషన్ దుకాణాల్లో చేతి సంచుల పంపిణీ మళ్లీ అటకెక్కింది.

ఇంట్లో ఇతర అవసరాలకు ఉపయోగపడేలా : ఈ చేతి సంచిని ప్రజలు ఇంట్లో ఇతర అవసరాలకు కూడా ఉపయోగించుకునేలా రూపొందించారు. దీనిని పర్యావరణ హితంగా, ఎక్కువరోజులు ఉపయోగించుకునే మన్నికతో తయారు చేశారు. రోజు వారీ కూరగాయలు, నిత్యావసర సరుకులు ఇతర వినియోగ వస్తువులు కొని తెచ్చుకునేందుకు ఈ సంచి ఉపయోగపడుతుంది. ఈ సంచి వాడకంతో వాడకంతో ప్లాస్టిక్ వినియోగం కొంత మేర తగ్గే




అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డులకు పదేళ్ల సమయం : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా రేషన్ కార్డుల మంజూరు కూడా ప్రారంభించింది. గత పదేళ్లగా అర్హులైన చాలామందికి రేషన్‌కార్డులు అందలేదు. చాలా కుటుంబాల్లో సభ్యులు పెరిగనా, వారి పేర్లు అనుసంధానం మాత్రం కాలేదు. పెళ్లిళ్లు అయి అత్తవారింటికి వచ్చినా వారి పేరు మాత్రం కార్డుల్లో నమోదు కాలేదు. ఇలాంటి సమస్యలు దాదాపుగా ఇప్పుడు తొలగిపోయాయి. ఇప్పుడు వారందరికీ బియ్యం పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మొదటి నుంచి దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త కార్డులను విడతల వారీగా ఇస్తూ వస్తోంది. దీంతో పాటు అప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లనూ చేర్చుతోంది. అంతా బాగున్నా ఇప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో రేషన్ సంచుల పంపిణీ ఆగిపోయింది. ఎన్నికలు ముగిసిన తరువాత తిరిగి ప్రారంభిస్తామని అధికారులు భావిస్తున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గంగారం మహేష్

## యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 03 :** ఇల్లంతకుంట మండల మండల కేంద్రం ఎస్టి కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు.

# తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షురాలిగా ఎం. వరలక్ష్మి




**బన్సీలాల్ పేట్, అక్టోబర్ 3 :** తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మరోసారి డాక్టర్ మంచాల వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆమెకు నియామకపత్రం అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లో మీడియాతో శుక్రవారం వరలక్ష్మి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత అంకిత భావంతో కృషి చేస్తానన్నారు. దాదాపుగా గత రెండు దశాబ్దాలుగా సంస్థలో నిబద్ధతతో పనిచేస్తూ వస్తున్నానని అన్నారు.

# టెట్ నోటిఫికేషన్‌పై సందిగ్ధత - నవంబర్‌లో వస్తుందా, రాదా?

## 6 నెలలకు ఒకసారి టెట్ పరీక్షలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## - టెట్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో నవంబర్‌లో నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత

## - తీర్పు అమలైతే రాష్ట్రంలో సుమారు 30 వేల మందిపై ప్రభావం




**కబురు న్యూస్ :** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ నవంబరులో విడుదలవుతుందా అన్న విషయంపై అభ్యర్థుల్లో సందిగ్ధత నెలకొంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టెట్ జీఓలో సవరణలు చేయాల్సి ఉన్నందున ఆ ప్రక్రియ నెలరోజుల్లో పూర్తవుతుందా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ సవరణలను ప్రతిపాదిస్తూ విద్యాశాఖ దస్త్రం పంపినా సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలుచేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో జీఓలో సవరణలకు సర్కారు వెంటనే ఆమోదం తెలుపుతుందా అన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది.

టెట్ నోటిఫికేషన్?పై సందిగ్ధత : రాష్ట్ర ప్రభుత్వం 6 నెలలకోసారి టెట్ పరీక్షలను నిర్వహిస్తోంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఒకసారి, నవంబరు లేదా డిసెంబరులో మరోసారి నోటిఫికేషను విడుదల చేస్తోంది. గత సంవత్సరం నవంబరు 4న ఇచ్చి మరుసటిరోజు నుంచి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. అయితే ఈసారి నవంబరు నోటిఫికేషన్ విడుదలపై అభ్యర్థులలో సందిగ్ధత నెలకొంది. సెప్టెంబరులో సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పే దీనికి ప్రధాన కారణం.

**సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే :**

టెట్ ఉత్తీర్ణత కాని పక్షంలో : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబరు 1న తీర్పును వెలువరించింది. తీర్పు ఇచ్చిన తర్వాత రెండేళ్లలో అంటే 2027 నాటికి టెట్ ఉత్తీర్ణులు కావాలని పేర్కొంది. టెట్ ఉత్తీర్ణత కాని పక్షంలో ఉద్యోగం వదులుకోవాలని తెలిపింది.

వీరికి మాత్రం మినహాయింపు : అయితే ఐదేళ్లలో పదవీ విరమణ చేయబోయేవారికి మాత్రమే టెట్ అవసరం లేదని పేర్కొంది. అయితే వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాసవ్వాలని పేర్కొంది.

ఈ నేపథ్యంలో నవంబరులో టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం 2015 డిసెంబరు 23న జారీచేసిన జీఓ 36లో సవరణ చేయాల్సి ఉంటుంది. విద్యాశాఖ అధికారులు సైతం ఈ అంశాలపై చర్చలు జరుపుతున్నారు.

**ఉపాధ్యాయ సంఘాలు ఏమంటున్నాయంటే :** సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నాటి నుంచి రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర, రాష్ట్ర మంత్రులకు, విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నాయి. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి చాప రవి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. మరికొన్ని సంఘాలు కూడా అదే దిశగా అడుగుల వేస్తున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ సైతం అదే ఆలోచనలో ఉంది.

30 వేల మందిపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం : సుప్రీంకోర్టు తీర్పు అమలైతే రాష్ట్రంలో సుమారు 25 వేల నుంచి 30 వేల మందిపై దీని ప్రభావం పడనుందని విద్యాశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'సవరణలు చేయకుండా నోటిఫికేషన్? ఇవ్వరాదు సవరణలు చేసి ఇస్తే ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వస్తుంది' అనే భిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గతంలో (ఏప్రిల్/మే) జరిగిన టెట్‌కు 1,37,429 మంది హాజరుకాగా 59,692 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈసారి కనీసం లక్షన్నర నుంచి 2 లక్షల వరకు దరఖాస్తు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# నర్సంపేటలో దసరా ఉత్సవాలను ఘనంగా జరిపించిన ప్రభుత్వ అధికారులకు బీసీ సంక్షేమ సంఘం కృతజ్ఞతలు

## వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తెలంగాణ సేన,** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో దసరా పండుగ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో జమ్మి పూజ, బొడ్రాయి పూజ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జమ్మి పూజ, బొడ్రాయి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యక్రమాలతో పాటు పట్టణంలోని అంగడి మైదానంలో అంగ రంగ వైభవంగా జరుగుతున్న దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేటలో దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపాలిటీ సిబ్బంది కి అదే విధంగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ఏసీపీ రవీందర్ రెడ్డి, సిఐ రఘుపతి రెడ్డి, ఎస్సై లు రవీందర్, గూడ అరుణ్ కుమార్ లతో పాటు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బంది కి బీసీ సంక్షేమ సంఘం తరపున వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# కాల్వను ఆక్రమించారన్న మత్స్యకారులు

**సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ**

**కాల్వ జల సంధిపై మత్స్యకారులు, పోలీసులు, అధికారులతో కలెక్టర్ సమావేశం**

**సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ**

**మత్స్యకారుల ఆందోళన విరమణ**



బాపట్ల జిల్లా ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాల్వ వద్ద ఏర్పడిన వివాదంపై అధికారులు పది రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాల్వ సమస్యపై మత్స్యకారులు, పోలీసులు, అధికారులతో చీరాల ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కాల్వ జల సంధి వద్ద ఏర్పడిన సమస్యను పారదర్శకంగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు, మత్స్య శాఖ అధికారులు, పర్యావరణ నియంత్రణ బోర్డు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో వివాదాస్పద ప్రాంతాన్ని పరిశీలించాలని సూచించారు.అత్యవసరమైన వాటిపై తక్షణమే అధికారులు స్పందించాలన్నారు. మత్స్యకారులకు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే పరిస్థితులుంటే అడ్డుగా ఉన్నవి తక్షణమే తొలగించాలన్నారు. కాలువ వద్ద కొండరాళ్లు, రియల్టర్లు ఏర్పాటు చేశారని, వాటిని తొలగించాలని మత్స్యకారులు కలెక్టర్‌ను కోరారు. మత్స్యకారులకు ఏ సమస్యలు ఉన్నా ఎప్పుడైనా కలెక్టరేట్‌కు రావచ్చని, నేరుగా కలెక్టర్‌ను సంప్రదించవచ్చని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. 1972 సంవత్సరం నుంచి 10 గ్రామాల మత్స్యకారులు ఆ కాల్వపై ఆధారపడి సముద్రంలో వేట సాగిస్తున్నామని, వెంకట్రావు అనే వ్యక్తి కాల్వను ఆక్రమించి నిర్మాణాలు చేశారని ఫిర్యాదు చేశారు.దీంతో 40 బోట్లు దెబ్బతిన్నాయని, కొందరు గాయపడ్డారని, ఒక్కొక్క మత్స్యకారుడికి రూ.ఒక లక్షకు పైగా నష్టం వాటిల్లిందని మత్స్యకారులు కలెక్టర్‌కు వివరించారు. సముద్రంలో వాయుగుండం, అల్పపీడనం, తుపాను వంటి విపత్తుల సంభవించినప్పుడు ఈ ప్రాంతంలోనే 2,000 బోట్లు భద్రపరచుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క బోటుపై పది కుటుంబాలు ఆధారపడి ఉంటాయని అన్నారు. ఆక్రమణలు తొలగించి, గతంలో ఉన్నట్లుగానే కాల్వను సరి చేయాలని మత్స్యకారులు కోరారు దీనిపై సమగ్ర నివేదిక 10 రోజుల్లో గా ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో చీరాల, బాపట్ల ఆర్డీవోలు టి. చంద్రశేఖర్, పి. గ్లోరియా, మత్స్యశాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, డీఎస్పీలు పాల్గొన్నారు. 'తక్షణమే మా సమస్యను పరిష్కరించి, మాకు ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. దీని గురించి ఇప్పటికే కలెక్టర్‌కు తెలియజేశాం. సమగ్ర విచారణ అనంతరం మాకు తగిన న్యాయం చేస్తామని వారు తెలిపారు. సీ మౌత్ వద్ద అక్రమ నిర్మాణాలు తొలగించకుంటే తుపాన్ల సమయంలో సముద్రంలోని బోట్లను ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాలువలో తరలించలేం.'

**52 రోజులు శ్రీలంక జైల్లో కాకినాడ మత్స్యకారులు – ప్రభుత్వం సహకారంతో క్షేమంగా ఇంటికి**

సముద్ర ముఖద్వారం వద్ద అక్రమంగా నిర్మిస్తున్న రిసార్ట్‌ను తొలగించాలంటూ బాపట్లలో చీరాల మండలం వాడరేవు, దానవాయిపేట, అడివిపాలెం మత్స్యకారులు ఆందోళనకు దిగారు. రిసార్ట్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలంటూ పాత బస్టాండ్ కూడలిలో బైఠాయించి నిరసన తెలిపారు. సీ మౌత్ వద్ద అక్రమ నిర్మాణాలు తొలగించకుంటే తుపాన్ల సమయంలో సముద్రంలోని బోట్లను ఈపురుపాలెం స్ట్రెట్ కట్ కాలువలో తరలించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించే దాకా ఆందోళన విరమించబోమని భీష్మించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ వినోద్ కుమార్ వారితో చర్చలు జరిపారు. సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో మత్స్యకారులు ఆందోళన విరమించారు.

# ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు

**నీట మునిగిన పొలాలు**

**ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎడతెరిపిలేని వర్షం**

**పొంగిన నదులు, వాగులు, వంకలు**

**కొన్నిచోట్ల కాలువలు, చెరువులకు గండ్లు**



ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిన్నటి నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి నదులు, వాగులు, వంకలు పోటెత్తాయి. కొన్నిచోట్ల కాలువలు, చెరువులకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. విద్యుత్ శాఖపైనా తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వందల ఎకరాల్లో వరి, అరటి, కూరగాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా.తీవ్ర వాయుగుండం ప్రభావం ఉమ్మడి విజయనగరం జిల్లాపై స్పష్టంగా కనిపించింది. విజయనగరం, మన్యం జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. అత్యధికంగా గరివిడి, గుర్లలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. చీపురుపల్లి, నెల్లిమర్లలో 6, తెర్లాం, మెరకముడిదాంలో 5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మన్యం జిల్లాలో సగటు వర్షపాతం 4.8 సెంటీమీటర్లుగా నమోదైంది. పాలకొండ, వీరఘట్టం, భామిని, కొమరాడ, కురుపాం మండలాల్లో కుండపోత పోసింది. 2 జిల్లాల్లో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.

**ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ వర్షాలు – నీట మునిగిన పొలాలు**

పోటెత్తిన వంశధార, నాగావళి నదులు: ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పార్వతీపురం మన్యం జిల్లాలో వంశధార, నాగావళి నదులు పోటెత్తాయి. నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. భామిని మండలంలో కొసలి, కీసర గ్రామాల అనుసంధాన రహదారులపై వరద నీరు పారుతోంది. 2 గ్రామాల్లోకి నీరు చేరింది. జియ్యమ్మవలస మండలం బాసంగినిని నాగావళి వరద ముంచెత్తింది. మన్యం జిల్లాలో ఇప్పటి వరకు 2240 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అత్యధికంగా 1100 ఎకరాల్లో వరి, 600 ఎకరాల్లో మొక్కజొన్న, 470 ఎకరాల్లో పత్తి దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.భామిని, వీరఘట్టం, కొమరాడ, కురుపాం మండలాల్లో పంట నష్టాల తీవ్రత ఎక్కువ ఉన్నట్లు అధికారులు తెలిపారు. విజయనగరం జిల్లాలో 17 మండలాల్లో 1250 ఎకరాల్లో వరి మునిగినట్లు వెల్లడించారు. మెంటాడ మండలం పోరాం, బుచ్చిరాజుపేట, గుర్రమ్మవలస, బొబ్బిలి మండలం కొత్తపెంట, దత్తిరాజేరు మండలం దత్తిలో పలు రకాల పంటలకు నష్టం జరిగిందని అన్నారు. విద్యుత్తు శాఖకు రూ.20 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.ఉమ్మడి విజయనగరం జిల్లాలో పలు ప్రధాన రహదారులు దెబ్బతిన్నట్లు సమాచారం అందిందని అధికారులు తెలిపారు. కంబర, కంబరవలస, చిట్టపుడివలస, మొదటికెళ్ల, శ్రీహరిపురం గ్రామాల్లో 650 ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లింది. వాయుగుండం కారణంగా నోటి దగ్గరకు వచ్చిన పంట నాశనమైపోయిందని అరటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు అసౌకర్యం లేకుండా: హోంమంత్రి భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదుల ఉప్పొంగిన నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం కలెక్టర్లు, ఎస్పీలతో హోం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వరద పరిస్థితులపై ఆరా తీసిన మంత్రి, జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యలకు పోలీస్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నది లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని ఆదేశించారు. విపత్తుల సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని సూచించారు. విపత్తుల సంస్థ హెచ్చరిక సందేశం వచ్చినప్పుడు ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు.రైతులు ఆందోళన చెందొద్దు: వర్ష తీవ్రతపై మన్యం, అల్లూరు సీతారామరాజు జిల్లాల కలెక్టర్లతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. ముందస్తు జాగ్రత్తల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగామన్నారు. వర్షాల వల్ల జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని మంత్రి సూచించారు. స్కూల్స్, అంగన్వాడిలకు, సెలవు ప్రకటించామని కలెక్టర్లు తెలిపారు. రెడ్ అలెర్ట్ జారీ చేసినందున జాలర్లు వేటకి వెళ్లరాదని కోరారు. గిరిజన ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగడం వలన ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి చెప్పారు. వ్యవసాయ, ఉద్యాన వన పంటల నష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నష్టపోయిన కరెంట్, పంట నష్టాలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.

# 'బ్లూ ఆధార్ కార్డు' ఎవరికి ఇస్తారు

**దరఖాస్తు చేసుకోవడం ఎలా**

**ఐదేళ్లలోపు చిన్నారులకు బ్లూ ఆధార్ లేదా బాల ఆధార్**

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి కావాల్సిన పత్రాలు తదితర వివరాలు మీకోసం**




ఈ రోజుల్లో ఆధార్ కార్డు ఎంత ముఖ్యమైనదో అందరికీ తెలిసిందే. మన దేశంలో ప్రతి పౌరునికి ఆధార్ గుర్తింపనేది తప్పనిసరి. ఇది వ్యక్తిగత గుర్తింపుతో పాటు అడ్రస్ ప్రూఫ్?గా కూడా ఉపయోగపడుతుంది. అయితే ఐదేళ్లలోపు వయసులోగల పిల్లల కోసం బాల ఆధార్ అందుబాటులో ఉందని మీకు తెలుసా ఇందులో చిన్నారి పేరుతో పాటు, ఫొటో, పుట్టిన తేదీ తదితర వివరాలు ఉంటాయి. తల్లిదండ్రుల్లో ఒకరి సెల్‌ఫోన్ నంబర్‌తో లింక్ చేయాల్సి ఉంటుంది. ఈ వయసు వరకు పిల్లల బయోమెట్రిక్ (వేలిముద్రలు, ఐరిస్ స్కాన్) అవసరం ఉండదు. ఈ కార్డు కాల పరిమితి పిల్లలకు ఐదేళ్ల వయసు వచ్చే వరకే ఉంటుంది. తర్వాత వేలిముద్రలు, కంటిపాప(ఐరిస్) లాంటి వివరాలను అందజేసి ఆధార్‌కార్డుని అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. చాలా సందర్భాల్లో పిల్లలకు ఆధార్ కార్డు అవసరం పడుతుంది. అందువల్ల బాల ఆధార్ లేదా బ్లూ ఆధార్ తీసుకోవడం చాలా ముఖ్యం. మరి ఈ కార్డుకు ఎలా దరఖాస్తు చేయాలి? ఏయే డాక్యుమెంట్లు అవసరముంటుంది? ఆన్‌లైన్‌లో ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలి? తదితర వివరాలు మీకోసం.

**కావాల్సిన డాక్యుమెంట్లు**

చిన్నారి బర్త్ సర్టిఫికేట్ లేదా హాస్పిటల్ డిశ్చార్జ్ సమ్మరీ డాక్యుమెంట్

తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్ కార్డ్ అవసరం (చిన్నారి ఆధార్‌కు లింక్ చేస్తారు)

అడ్రస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు

ఆన్‌లైన్‌లో బాల ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవడం ఎలా

మీ నగరాన్ని ఎంచుకుని సెల్‌ఫోన్ నంబర్‌ను ఎంటర్ చేసి ఓటీపీతో వెరిఫై చేసుకోవాలి.

దగ్గరలోని ఆధార్ సేవా కేంద్రానికి లేదా నమోదు కేంద్రానికి వెళ్లే తేదీ, సమయం బుక్ చేసుకోవాలి.

అపాయింట్‌మెంట్ రోజున తల్లిదండ్రుల్లో ఒకరు తమ బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేసి ఆధార్ వివరాలు ఇవ్వాలి.

చిన్నారి పుట్టిన తేదీ వివరాలు, అవసరమైన డాక్యుమెంట్లతో పాటు, అప్లికేషన్ ఫారమ్‌ను సమర్పించాలి.

ప్రాసెస్ పూర్తయిన తర్వాత బాల ఆధార్ మీ ఇంటి అడ్రస్‌కు పోస్టులో వస్తుంది.

మీ అప్లికేషన్ స్థితిని ఎప్పటికప్పుడు ఉడాయ్ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ఈ విధంగా ఆన్‌లైన్ విధానంలో బాల ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవాలి**

**ఆఫ్‌లైన్ విధానం :** బాల ఆధార్‌కార్డును ఆఫ్‌లైన్ విధానంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం మీకు దగ్గర్లోని ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించండి. అక్కడ దీనికి సంబంధించిన ఫారమ్‌ను అడిగి పూరించాలి. చిన్నారి డాక్యుమెంట్లతో పాటు తల్లిదండ్రుల్లో ఒకరు తమ బయోమెట్రిక్?, ఆధార్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం ఒక అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్ వస్తుంది. దాంట్లో ఎన్‌రోల్‌మెంట్ ఐడీతో ఆధార్ కార్డుకు సంబంధించిన స్టేటస్‌ను చెక్ చేసుకోవచ్చు. సుమారు 60-90 రోజుల్లో బాల ఆధార్ కార్డు మీ చిరునామాకు పంపిస్తారు. పైన వివరించిన విధంగా మీకు నచ్చిన విధానంలో బాల ఆధార్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో వివరాలన్నింటిని కరెక్టుగానే ఇవ్వండి. లేదంటే భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పేర్ల విషయంలో జాగ్రత్త. ఆధార్ కార్డుపై అక్షర దోషాలు లేకుండా చూసుకోండి.

# టూరిస్ట్ డెస్టినేషన్లుగా పల్లెటూళ్లు

**అగ్రి టూరిజంతో కాలుష్యానికి దూరంగా ప్రశాంత జీవనం**

**నిజమైన పల్లె జీవితాన్ని ఆస్వాదించాలనే లక్ష్యంతో అగ్రిటూరిజం**

**2005 నుంచే ప్రారంభించిన కేంద్రం**

**దేశవ్యాప్తంగా 6,700 గ్రామాలకు విస్తరణ**

**గ్రామీణ అందాలను చూసి ముగ్ధులవుతున్న పర్యాటకులు**



పచ్చని పొలాల మధ్య స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ కాలువ గట్లమీద నడుద్దామా మట్టి బాటలపై ఎడ్ల బండి ఎక్కి తిరుగుదామా మంచె మీద కూర్చొని మైమరిచిపోదామా వీటన్నింటికీ వ్యవసాయ పర్యాటకం (అగ్రిటూరిజం) అవకాశం కల్పిస్తోంది. ఆధునిక ప్రపంచంలో కాలుష్యానికి దూరంగా ప్రకృతి ఒడిలోని పల్లెటూరి జీవన విధానం నగరాల్లో నివసిస్తున్న వారినే కాకుండా విదేశీ పర్యాటకులను సైతం ఆకర్షిస్తుంది.నిజమైన పల్లె జీవితాన్ని ఆశ్వాదించేందుకు : అగ్రిటూరిజం ద్వారా నిజమైన పల్లె జీవితాన్ని ఆస్వాదించడంతో పాటు దేశంలోని వ్యవసాయ ప్రాధాన్యం, వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వాలను తెలుసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దీనికి రూపకల్పన చేసింది. 2005లో అగ్రిటూరిజం ఇండియా సంస్థను ఏర్పాటు చేసింది. స్వదేశీ దర్శన్, అప్నాదేశ్, వైబ్రెంట్ విలేజెస్ ప్రాజెక్టులలో భాగంగా వ్యవసాయ పర్యాటకాన్ని చేర్చారు.కోటి మందికి పైగా పర్యాటకులు : భారత్‌లో తొలిసారిగా మహారాష్ట్రలోని పల్శివాడి గ్రామంలో ప్రారంభమైంది. తర్వాత ఈ ప్రాజెక్టు దేశవ్యాప్తంగా 6,700 గ్రామాలకు విస్తరించింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు దేశవిదేశాలకు చెందిన 1.20 కోట్ల మంది పర్యాటకులు మన పల్లెటూళ్లకు తరలివచ్చారు. పల్లె అందాలు చూసి ముగ్ధులయ్యారు. పర్యాటక, వ్యవసాయ శాఖలతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, రైతులు, టూర్ ఆపరేటర్ల సహాయంతో ఇది సాగుతోంది.

**పర్యాటకులు ఏం చేస్తారంటే :**

పర్యాటకులు గ్రామాలకు వెళ్లి అక్కడ రైతుల ఇళ్లల్లో బసచేసి అక్కడి పరిస్థితులను అనుభూతి చెందుతారు.

కోడి కూతలతో, ఆవుల అంబరావాలతో పొద్దున్నే నిద్రలేస్తారు.

ప్రాంతానికి సంబంధించిన పల్లెటూరి సంప్రదాయ దుస్తులను ధరిస్తారు.

గ్రామీణ ఆహారాన్ని తింటారు.

రైతులతో కలిసి ఎడ్ల బళ్లపై, ట్రాక్టర్లపై విహరిస్తారు.

గ్రామంలోని రైతులతో పాటు పొలం దున్నడం, కలుపు తీయడం, పంట కోయడం వంటి పనుల్లో పాల్గొంటారు.

పండ్ల తోటలు ఇతర ఉద్యాన క్షేత్రాలకు వెళతారు. పండ్లు కోసుకొని తింటారు.

వ్యవసాయ ఉత్పత్తులు, గ్రామీణ చేతి వృత్తులను పరిశీలిస్తారు.

**మన తెలుగు రాష్ట్రాల్లో :** తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో ద్రాక్షతోటలు, కందులు, మానుకోటలో మిర్చి, ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా, నల్గొండ జిల్లాలో బత్తాయి, సిద్ధిపేట జిల్లాలో కూరగాయలు, నిజామాబాద్ జిల్లాలో గోదావరి తీర ప్రాంత గ్రామాలు, ఆర్మూర్‌లో పసుపు, జగిత్యాలలో మామిడి, వరంగల్‌లో మిర్చి తోటలు, ఖమ్మంలో పామాయిల్ తోటలున్న గ్రామాలను సందర్శించవచ్చు. ఆంధ్రప్రదేశ్ కోనసీమలో కొబ్బరి, అరటి తోటలు, మదనపల్లెలో టమాట తోటలు, అరకులో అటవీ వ్యవసాయం, అనంతరపురం జిల్లాలో వేరుశనగ తోటలు, చిత్తూరులో జీడిపప్పు, కడియంలో పూలతోటలున్న గ్రామాలను సందర్శించవచ్చు. తీర ప్రాంతంలోని మత్స్యకార గ్రామాల్లో చేపలు, రొయ్యల సాగు చూడొచ్చు. అయితే దీనికోసం ప్రత్యేకంగా పర్యాటకశాఖ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించట్లేదు. సొంతగా మనమే ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.దేశంలో పలు పర్యాటక గ్రామాలు : 2025 సంవత్సరానికిగాను కేరళలోని కుమరకోం, మహారాష్ట్రలోని కర్దె, పంజాబ్‌లోని సేంద్రియ వ్యవసాయ కేంద్రమైన హన్సాలి, ఉత్తరాఖండ్‌లో ప్రకృతి సేద్యం జరిగే సుపి, బెంగాల్‌లో పత్తి ఉత్పత్తి కేంద్రమైన బారానగర్?లు ఉత్తమ వ్యవసాయ పర్యాటక గ్రామాలుగా ఎంపికయ్యాయి.ద

# తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ పిలుపు

**ఇరువురు సమన్వయంతో ముందుకు సాగాలన్న హర్యానా మాజీ గవర్నర్**

**అభివృద్ధి విషయంలో ఒకరినొకరు ఆటంకం కలిగించుకోవద్దని హితవు**

**ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్న దత్తాత్రేయ**



తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమన్వయంతో ముందుకు సాగాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉభయ రాష్ట్రాల అభివృద్ధి విషయంలో ఒకరికొకరు ఆటంకాలు కలిగించకూడదని సూచించారు.ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలయ్'-బలయ్'తో తెలుగు ప్రజలంతా కలిసి ఉండే వాతావరణం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లవల్లికి కొత్త కళ - ఏడాదిలోపు పూర్తి స్థాయిలో అభివృద్ధి

**మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు**

**427 మంది పారిశ్రామికవేత్తలకు లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయింపు**

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానిక ప్రజలు హర్షం**

కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామికవాడలో కొత్త పరిశ్రమల ఏర్పాటుతో సందడి వాతావరణం నెలకొంది. కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంతో కొత్త పరిశ్రమలు కొలువు తీరుతున్నాయి. 400 మందికి పైగా పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటును ముమ్మరం చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం మల్లవల్లి పారిశ్రామికవాడపై ప్రత్యేక దృష్టి పెట్టింది. పారిశ్రామికవాడ కోసం మల్లవల్లిలో 14 వందల 67 ఎకరాల భూమిని సేకరించారు. పరిశ్రమల స్థాపన కోసం ఏపీఐఐసీకి దరఖాస్తు చేసుకున్న పారిశ్రామికవేత్తలలో 427 మందికి లాటరీ ద్వారా ప్లాట్‌లను కేటాయించింది. భూములు పొందిన పారిశ్రామికవేత్తలు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించారు.

మల్లవల్లి పారిశ్రామికవాడపై ప్రత్యేక దృష్టి – ఏడాదిలోపు అభివృద్ధి చేపట్టనున్నా పారిశ్రామికవేత్తలు

మల్లవల్లి పారిశ్రామికవాడను గత వైఎస్సీర్సీపీ ప్రభుత్వం గాలి కొదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సదుపాయం కల్పించారు. ఐదేళ్లు చీకట్లో ఉన్న ఈ పారిశ్రామికవాడలో మళ్లీ వెలుగులు వస్తున్నాయని పారిశ్రామికవేత్తలు అంటున్నారు.'మల్లవల్లి పారిశ్రామిక వాడ విజయవంతంగా నడుస్తోంది. మేము ఏడు, ఎనిమిది సంవత్సరాల క్రితం వచ్చినప్పుడు పరిస్థితి బాగోలేదు. ఇప్పుడు చాలా బాగుంది. రహదారులు వేశారు. ఏపీఐఐసీ వారు మంచి గైడెన్స్ ఇచ్చారు.'అశోక్ లే ల్యాండ్ యూనిట్ ప్రారంభమైన తర్వాత మల్లవల్లికి కొత్త కళ సంతరించుకుంది. సుమారు 60 నుంచి 65 సంస్థలు నడుస్తున్నాయి. పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసిన పారిశ్రామికవేత్తలు ప్రస్తుతం ఉత్పత్తులు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఏడాదిలోపు మల్లవల్లి పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పాత ధర ప్రకారమే రిజిస్ట్రేషన్ : మరోవైపు ఇటీవల కూటమి ప్రభుత్వం




అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ధర ఆధారంగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టింది. ఎకరానికి భూమి ధర రూ.80 లక్షల నుంచి మళ్లీ రూ.16,50,000లకు తగ్గించి పరిశ్రమలకు కేటాయించింది. రిజిస్ట్రేషన్ చేసిన తేదీ నుంచి 24 నెలల్లో యూనిట్‌ను ఉత్పత్తిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిబంధన విధించింది. కొంతమందికి వ్యక్తులు తమ ప్లాట్‌లను 2 నెలల కిందటే ప్లాట్లు రిజిస్టర్ చేసుకున్నారు. అయితే, భవనాల నిర్మాణానికి అనుమతుల రాక వారు ఇబ్బందులు పడుతున్నారు.172 మందికి నిలిచిన రిజిస్ట్రేషన్ : రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఎన్‌వోసీ ఇస్తేనే బ్యాంకుల నుంచి రుణాలు పొందే అవకాశం ఉంది. రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్నారు. దీని ఆధారంగా రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు అంగీకరించడం లేదు. గత ప్రభుత్వం నిర్ణయించిన అధిక ధర చెల్లించేందుకు అంగీకరించని వారిలో 56 మందికి నోటీసులు ఇచ్చింది. వీరిలో 40 మంది కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులు కొట్టివేయబడిన తర్వాతే వారికి రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉంటుంది.దాదాపు 36 మందికి కేటాయించిన ప్లాట్లలో భారీ గుంతలు ఉన్నాయి. వాటిని పూడ్చేందుకు భారీగా ఖర్చు అవుతుంది. అందుకే ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. వారికి ఏ ప్లాట్లు కేటాయిస్తారో ఇంకా స్పష్టత రాలేదు. మిగిలిన వారికి రిజిస్ట్రేషన్ చేసేందుకు ఇబ్బందులు లేకున్నా అధికారులు ఆలస్యం చేస్తున్నారు.

## కీరదోస ఎలా తినాలి తొక్క తీశా తీయకుండానా



సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది.. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.

**1 / 5**

సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**2 / 5**

కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు.

**3 / 5**

అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది. అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది.

**4 / 5**

దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి. దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి.

## బండి మీద బజ్జీలు, పునుగులు మీ ఫేవరెట్టా ఈ 3 వ్యాధులు రావడం గ్యారెంటీ



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు.. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము.

### పరిశుభ్రత లేకపోవడం వల్ల సమస్యలు

రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ %ూ%, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.

### నూనె నాణ్యత వల్ల ఆరోగ్య సమస్యలు

బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి.

### అధిక కేలరీలు, ఊబకాయం

బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

### జీర్ణ సమస్యలు

ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి.

### అలర్జీలు, ఆహార సున్నితత్వం

రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

### స్పేస్డ్ రిపిటీషన్

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

### మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### పురుసాటో జ్ఞాపక టెక్నిక్

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.

మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్

వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.


**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.

పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని



సందర్భాల్లో డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.


### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

# పండగ వేళ గుడ్‌న్యూస్ చెప్పనున్న కేంద్రం.. ఉద్యోగులకు డీప పెంపు

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకుపధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సరవణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రివర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది.కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను (%సూ×జూ×చీ-×ఔ%) ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.



# సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గిన ఆటో మొబైల్ సేల్స్.. పండుగల సీజన్‌పైనే భారం..!



ఎప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటో కంపెనీలకు ఊరట కలుగడంతో పాటు అక్టోబర్‌పై ఆశలను రేకెత్తించింది. సెప్టెంబర్‌లో రిటైల్ ఆటోమొబైల్ సేల్స్ దాదాపు 13శాతం పడిపోయాయి. పండుగ సీజన్‌కు ముందు నెలాఖరు నాటికి డిమాండ్ మొదలైంది. దాంతో ఆటో కంపెనీలకు ఊరట కలుగడంతో పాటు అక్టోబర్‌పై ఆశలను రేకెత్తించింది. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నాటికి మొత్తం 1.51 మిలియన్ వాహనాలు నమోదయ్యాయి. గత సంవత్సరం ఇదే సమయంలో 1.74 మిలియన్ యూనిట్లతో పోలిస్తే ఇది 13.28 శాతం తగ్గింది. ఈ గణాంకాలు రిజిస్ట్రేషన్స్ మాత్రమే ప్రతిబింబిస్తాయని.. పూర్తి డెలివరీల వివరాలు కొద్దిరోజుల తర్వాత మాత్రమే తెలుస్తుందని ఆటో పరిశ్రమ నిపుణులు తెలిపారు. సెప్టెంబర్ తొలి మూడువారాల్లో కొనుగోళ్లు మందగించాయి.పండుగ ఆఫర్లు, జీఎస్టీ రేట్లలో మార్పుల్లో స్పష్టత కోసం కొనుగోలుదారులు వాహనాలను కొనుగోలు చేయకుండా నిరీక్షించినట్లుగా పరిశ్రమ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో పితృపక్షాలు సైతం షాపింగ్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 22న నవరాత్రుల ప్రారంభం నుంచే మార్కెట్‌లో సందడి కనిపించిందని.. జీఎస్టీ సంస్కరణలతో ధరలు సైతం తగ్గడంతో షోరూమ్స్ సందడిగా కనిపించినట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల విభాగాల షోరూమ్‌ల్లో కస్టమర్ల రద్దీ, బుకింగ్‌లు, ఎక్వైరీలు పెరిగాయి. దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సెప్టెంబర్ 22 నుంచి 25 మధ్య కేవలం నాలుగు రోజుల్లో 75వేల వాహనాలను విక్రయించింది.మారుతి ఆగస్టు నెల మొత్తంలో సుమారు 1.35లక్షల యూనిట్లను విక్రయించింది. నెలాఖరు నాటికి డిమాండ్ ఎంత వేగంగా పెరిగిందో గణాంకాలు చెబుతున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో నవరాత్రి వేడుకలు ప్రారంభం కాగా.. పండుగల ప్రభావం సెప్టెంబర్‌లో కనిపించలేదు. ఈ సంవత్సరం సెప్టెంబర్ చివరి వారంలో డిమాండ్ కనిపించింది. ఇక రాబోయే నెలల్లో అమ్మకాలు జోరుగా సాగుతాయని ఆటోమొబైల్ ఇండస్ట్రీ భావిస్తున్నది. అక్టోబర్‌లో పండుగలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. పెట్రోల్ కార్లపై (1200సీసీ వరకు), డీజిల్ కార్లపై (1500 సీసీ వరకు) 18శాతానికి జీఎస్టీ తగ్గింది. అంతకంటే ఎక్కువ సీసీ కలిగిన వాహనాలపై 40శాతం.. ఇక ఎలక్ట్రికల్ వాహనాలపై కేవలం 5శాతం జీఎస్టీ పరిమితం చేయడంతో పరిశ్రమకు ఊతమిస్తుందని ఆటో ఇండస్ట్రీ భావిస్తున్నది.

# ఆర్బీఐ కీలక ప్రకటన.. వడ్డీరేట్లు మరోసారి యథాతథం

పండగ వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. పండగ వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నం సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రిజర్వుబ్యాంక్ మూడు విడతలుగా వడ్డీరేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మూడు వరుస సమీక్షల్లో కలిపి ఒక్క శాతం లేదా 100 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఇప్పుడు మరోసారి యథాతథంగా ఉంచింది. కాగా, తర్వాత జరిగే అంటే డిసెంబర్ సమీక్షలో మాత్రం రెపోరేటు పావు శాతం తగ్గి 5.25 శాతానికి దించవచ్చని మార్కెగ్ వర్గాలు అంచనా వేస్తున్నారు.చిన్న మొత్తాలపై వడ్డీ యథాతథంమరోవైపు చిన్న మొత్తాలపై వడ్డీరేటును మరోసారి యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1 నుంచి మూడు నెలల పాటు ప్రస్తుతం ఉన్న వడ్డీరేట్లు కొనసాగనున్నాయని తెలిపింది. దీంతో చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం ఇది ఏడోసారి కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి పథకం కింద వడ్డీరేటు 8.2 శాతంగాను, అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)పై 7.1 శాతం, పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్ స్కీంపై 4 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది



# పండుగల వేళ పెరిగిన గ్యాస్ ధర.. కమర్షియల్ సిలిండర్‌పై రూ.15.50 వడ్డన..!




గ్యాస్ ధరలు వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. పండుగ వేళ గ్యాస్ భారం స్వల్పంగా పెరిగింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచినట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు తాజాగా ప్రకటించాయి. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ప్రకటించాయి. గ్యాస్ ధరలు వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. పండుగ వేళ గ్యాస్ భారం స్వల్పంగా పెరిగింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచినట్లు చమురు మార్కెటింగ్ కంపెనీలు తాజాగా ప్రకటించాయి. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ప్రకటించాయి. దాంతో వాణిజ్య సిలిండర్ ధర రూ.1595.50కి పెరిగింది. కీలక పండుగలకు ముందు వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే హెూటల్స్, రెస్టారెంట్లతో పాటు పలు రంగాలను ప్రభావితం చేయనున్నది. సవరించిన రేట్ల ప్రకారం.. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.15.50 పెరగ్గా.. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ రూ.1,595.50 పెరిగింది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో రూ.1,547, చెన్నైలో రూ.1,754, కోల్‌కతాలో రూ.1,700కి పెరిగింది. ఇక 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు లేదు. దాంతో గృహ గ్యాస్ వినియోగదారులకు ఊరట లభించినట్లయ్యింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ముంబయిలో రూ.852.50, ఢిల్లీలో రూ.853, చెన్నైలో రూ.868.50, కోల్‌కతాలో రూ.879, హైదరాబాద్‌లో రూ.925గా ఉన్నది.వాస్తవానికి వాణిజ్య అవసరాల కోసం వినియోగించే సిలిండర్‌ల ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన మార్పులు చేస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ, ప్రభుత్వ విధానాలు, పన్ను విధానంలో మార్పులు, డిమాండ్ సరఫరాల్లో సీజనల్ మార్పులు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఆయిల్ కంపెనీలు ఖర్చులు ఆదాయం తదితర అంశాల ఆధారంగా ప్రకటించాయి. దాంతో వాణిజ్య సిలిండర్ ధర రూ.1595.50కి పెరిగింది. కీలక పండుగలకు ముందు వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే హెూటల్స్, రెస్టారెంట్లతో పాటు పలు రంగాలను ప్రభావితం చేయనున్నది. సవరించిన రేట్ల ప్రకారం.. 19 మేరకు పెంచినట్టు ప్రకటించాయి. గ్యాస్ ధరలు కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.15.50 పెరగ్గా.. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య సిలిండర్ రూ.1,595.50 పెరిగింది. దేశ ఆర్థిక రాజధాని 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరను రూ.15.50 మేరకు పెంచినట్టు ముంబయి మహానగరంలో రూ.1,547, సిలిండర్ ధరల్లో మార్పులు చేస్తూ వస్తాయి. అయితే, మార్కెట్ ఒడిదుడుకుల ప్రభావం సామాన్యులపై పడకుండా ప్రభుత్వం గృహవినియోగ సిలిండర్ల ధరలను నియంత్రిస్తుంది. డొమెస్టిక్ గ్యాస్ ధరలను ప్రభుత్వం నియంత్రిస్తుండడంతో జనాలకు ఊరట కలుగుతున్నది. అయితే, వాణిజ్య సిలిండర్ల ధరలను మాత్రం ప్రతినెలా మారుతుంటాయి. ఒక్కో సందర్భంలో ధరలు తగ్గుతుంటాయి. అయితే, గత సెప్టెంబర్‌లో ధరలు పెరిగిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ధరలు పెరగడంతో హెూటల్స్, క్యాటరింగ్ సేవలు తదితర వాణిజ్య సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఇవన్నీ రోజువారీ కార్యకలాపాల కోసం ఎల్‌పీజీపైనే ఆధారపడుతుంటాయి. సిలిండర్ ధర పెరగడంతో ఈ వ్యాపారాల నిర్వహణ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఖర్చులను వినియోగదారుల నుంచి రాబట్టేందుకు ధరలను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# గోల్డ్‌పై రూ.1,21,100



బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. బుధవారం దేశీయ మార్కెట్‌లో మరింత పెరిగి నూతన గరిష్ఠాలను అధిరోహించాయి. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,21,100 పలికింది. బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. బుధవారం దేశీయ మార్కెట్‌లో మరింత పెరిగి నూతన గరిష్ఠాలను అధిరోహించాయి. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,21,100 పలికింది.మంగళవారం ముగింపుతో చూస్తే రూ.1,100 ఎగిసింది. ఇక హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ రేటు రూ.1,800 పుంజుకొని రూ.1,19,240గా నమోదైంది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.1,650 పెరిగి రూ.1,09,300గా ఉన్నది. కిలో వెండి ధర రూ.1,50,500 వద్ద యథాతథంగా ఉన్నది

# మెరిసిన బ్యాంకింగ్ షేర్లు



సెన్సెక్స్ 716, నిఫ్టీ 225 పాయింట్లు వృద్ధి దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. బుధవారం అటు బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ భారీ లాభాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యసమీక్ష నేపథ్యంలో బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల షేర్లు మదుపరులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. బుధవారం అటు బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ భారీ లాభాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యసమీక్ష నేపథ్యంలో బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల షేర్లు మదుపరులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ అంచనాలను ఆర్బీఐ పెంచడం, అలాగే ద్రవ్యోల్బణం అంచనాలను తగ్గించడం కలిసొచ్చింది. అంతేగాక ద్రవ్యోల్బణం తగ్గినా, అమెరికా సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ ప్రభావితమైనా..కీలక వడ్డీరేట్లకు తప్పక కోత పెడుతామంటూ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇచ్చిన భరోసా ఇన్వెస్టర్లను పెట్టుబడుల దిశగా నడిపించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 715.69 పాయింట్లు కోలుకుని 80,983.31 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 800.81 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ 225.20 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 24,836.30 వద్ద నిలిచింది. సెన్సెక్స్ షేర్లలో టాటా మోటర్స్ విలువ అత్యధికంగా 5.54 శాతం పుంజుకున్నది. కొటక్ మహీంద్రా, ట్రెంట్, సన్ ఫార్మా, యాక్సిస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ లాభపడ్డాయి

# జీఎస్టీ వసూళ్లు రూ.1.89 లక్షల కోట్లు





జీఎస్టీ వసూళ్లు అంచనాలకుమించి నమోదయ్యాయి. గత నెలకుగాను రూ.1.89 లక్షల కోట్ల మేర వసూలయ్యాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. జీఎస్టీ వసూళ్లు అంచనాలకుమించి నమోదయ్యాయి. గత నెలకుగాను రూ.1.89 లక్షల కోట్ల మేర వసూలయ్యాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది వసూలైన రూ.1.73 లక్షల కోట్లతో పోలిస్తే 9.1 శాతం అధికమవగా, అలాగే అంతక్రితం నెలలో నమోదైన దాంతో పోలిస్తే 1.5 శాతం పెరిగాయని తెలిపింది.దీంట్లో దేశీయంగా జీఎస్టీ వసూళ్లు ఏడాది ప్రాతిపదికన 6.8 శాతం ఎగబాకి రూ.1.36 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతులపై పన్ను వసూళ్లు 15.6 శాతం అధికమై రూ.52,492 కోట్లకు చేరాయి.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డీప 3 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకుప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 3 శాతం పెంచింది. కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 3 శాతం పెంచింది. డీఏ పెంప్రతిపాదనలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజా నిర్ణయంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 55 నుంచి 58 శాతానికి పెరిగింది. ఉద్యోగులకు పెరిగిన డీఏ జులై నుంచి వర్తించనుంది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనున్నది.కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో కూడా డీఏని 2శాతం పెంచిన విషయం తెలిసిందే. ఇప్పుడు మూడు శాతం పెంపుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది




# థియేటర్‌లో ఆదరణ లేదు..
# ఓటీటీలో మాత్రం ఘాటికి మంచి రెస్పాన్స్ !

సీనియర్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'ఘాటి' రీసెంట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొందించిన ఈ యాక్షన్ డ్రామా సినిమాపై విడుదలకు ముందు భారీ అంచనాలు ఏర్పడినప్పటికీ, విడుదల తర్వాత మాత్రం ప్రేక్షకుల్లో మిక్స్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అనుష్క శెట్టి ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆమె ఎమోషనల్ సీన్స్‌లో చూపిన నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ముఖ్యంగా ఒక పూజా సీన్ ఆమె కెరీర్‌లో హైలైట్‌గా నిలిచిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆమె పెర్ఫార్మెన్స్‌ను "సలార్", "కేజీఎఫ్" లెవెల్‌కి పోల్చుతూ ప్రశంసించారు. అయితే అనుష్క నటన ఎంతగానో మెప్పించినా, సినిమా కథ, స్క్రీన్‌ప్లే మాత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. పేసింగ్ నెమ్మదిగా ఉందని,ఇంటర్వెల్ వరకూ కథ సాగదీసినట్టుంది అని, కొన్ని యాక్షన్ సీన్స్ పండించలేకపోయాని చెప్పుకొస్తున్నారు. సినిమాలో కూడా కొత్తదనం లేదని, స్లోగా కథ నడిచినట్టు అనిపించిందని ప్రేక్షకుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సీన్లు రిపిటేటివ్‌గా అనిపించాయని కూడా విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల విజువల్స్ ఆకట్టుకున్నటికీ, పూర్తిగా ప్రభావితం చేయలేకపోయాయి. బీజీఎం కొన్ని సీన్లలో బాగున్నా, ఎమోషనల్ కంటెంట్‌ను బలంగా తీసుకురాలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొత్తంగా సినిమా థియేటర్స్‌లో అంతగా అలరించలేకపోయింది. సెప్టెంబర్ 26 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఘాటి నంబర్ వన్ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నట్టుగా తెలుస్తుంది. 40 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిష్-అనుష్క కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కాబట్టి హోప్స్ భారీగానే పెట్టుకున్నారు. కాని మూవీ చూశాక ప్రేక్షకులు అంతగా సంతృప్తి చెందలేదు.



# ఆమె లేకపోతే ఇదంతా నా వల్ల అయ్యేదే కాదు : హీరో అజిత్

కోలీవుడ్‌లో నటుడు అజిత్ రూటే సపరేట్ అని చాలాసార్లు చెప్పుకున్నాం. ఆయన లోకమే వేరు. అజిత్ ది చాలా క్రియేటివ్ మైండ్. మొదటి నుంచి నటనపై దష్టి సారించి అగ్ర కథానాయకుడిగా ఎదిగారు. ఆ మధ్య ఒక ప్రముఖ విశ్వవిద్యాలయం విద్యార్థులకు హెలీకాప్టర్ టెస్ట్ పైలెట్ గానూ,ఎడ్వైజర్ గానూ వ్యవహరించారు. ఆ తరువాత గన్ షూటింగ్ పోటీల్లోనూ పాల్గొన్నారు. ఆ తరువాత బైక్ రేసుల్లోనూ పాల్గొన్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయి కారు రేసుల్లోను పొల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు. అజిత్ కుమార్ రేసింగ్ పేరుతో సొంతంగా పందెం పోటీలు సంస్థను ప్రారంభించారు. అలా తన రేస్ టీమ్‌తో ఇప్పటికే దుబాయి, బెల్జియం వంటి దేశాల్లో కార్ రేస్సుల్లో పోటీ చేసి తృతీయ స్థాయి పతకాలను గెలిచారు. తాజాగా శని, ఆదివారాల్లో స్పెయిన్‌లో జరిగిన కార్ రేస్సుల్లో పాల్గొని మరోసారి కాంస్య పతాకాన్ని గెలిచారు. కాగా ఈయన తాజాగా కథానాయకుడిగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీంతో త్వరలో కొత్త చిత్రానికి రెడీ అవుతున్నారు. ఇది అజిత్ నటించే 64వ చిత్రం అవుతుంది. ఈ సందర్భంగా అజిత్ ఒక భేటీలో పేర్కొంటూ తన తదుపరి కార్ రేస్ పోటిలో ఇండియన్ సినిమాను ప్రమోట్ చేయనున్నారని తెలిపారు. అలా తన కారుపై ఇండియా సినిమా లోగో ను పొందుపరచనున్నట్లు చెప్పారు. తన భార్య శాలిని గురించి పేర్కొంటూ ఆమె ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తోందని చెప్పారు. ఆమె సహకారం లేకపోతే ఇదంతా చేయడం తన వల్ల అయ్యేది కాదన్నారు. తాను లేనప్పుడు ఇల్లు, పిల్లల బాధ్యతలు తానే చూసుకుంటోందని చెప్పారు. తాను పిల్లల్ని చూడడం కూడా అరుదైపోయిందన్నారు. మీరు ఇష్టమైనది చేయాలనుకుంటే కొన్ని సమయాల్లో కొన్ని త్యాగం చేయక తప్పదన్నారు. తాను కొడుకు ఆద్విక్ కూడా బైక్ రేసీలంటే ఇష్టమే నన్నారు. తన గో కార్డింగ్ ప్రారంభించారని, అయితే అందులో ఇంకా పూర్తి శ్రద్ధ పెట్టలేదని పేర్కొన్నారు. సినిమా అయినా, రేసులు అయినా తన భావాలను పిల్లలపై బలవంతంగా రుద్దనన్నారు. వారు ఏం చేయాలనుకుంటారో అందుకు తన మద్దతు ఉంటుందని అజిత్ స్పష్టం చేశారు.




# విష్ణు విశాల్ నుంచి మరో క్రేజీ థ్రిల్లర్..
# 'ఆర్యన్' టీజర్ విడుదల

ప్రముఖ తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. 'ఆర్యన్' టీజర్.. ఒక హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మొదలయ్యే డార్క్ ఇంటెన్స్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. విష్ణు విశాల్ ఇందులో శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన గతంలో నటించిన సంచలన థ్రిల్లర్ 'రాట్ససన్' తర్వాత మరోసారి పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు విశాల్‌తో పాటు సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జిబ్రాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు:
# శశిరేఖ అందాన్ని చూశారా?

మెగాస్టార్ చిరంజీవి కొణిదెల హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నయనతార కథానాయికగా నటిస్తోంది. ఈ మధ్యే చిరు-నయనతార కాంబినేషన్‌లో ఓ సాంగ్ షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా ఈ మూవీ నుంచి నయనతార ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర పేరును శశిరేఖగా పరిచయం చేశారు.

పసుపురంగు చీరలో, కొప్పున పూలెట్టుకుని, చేతిలో ఓ గొడుగు పట్టుకుని ముసిముసి నవ్వులు నవ్వుతోంది నయన్. రేపు (అక్టోబర్ 2న) దసరా కానుకగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందన్నారు. అంటే మూవీ నుంచి ఏదైనా గ్లింప్స్ విడుదల చేసే అవకాశం ఉండొచ్చన్నమాట! ఇక ఈ చిత్రాన్ని అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదలవుతోంది.






# ధనుష్ 'తేరే ఇష్క్ మే'
# టీజర్ విడుదల

తనకు బాలీవుడ్‌లో రాన్‌జానా వంటి సూపర్ హిట్‌ని అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో ధనుష్ ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'తేరే ఇష్క్ మే' అంటూ రాబోతున్న ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో కృతి సనన్ కథానాయికగా నటించబోతుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం హిందీతో పాటు తమిళంలో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. ధనుష్ ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నా తండ్రిని దహనం చేయడానికి బనారస్ (కాశీ) వెళ్లాను. అప్పుడే నీకోసం కొంత పవిత్ర గంగాజలం తేవాలి అనుకున్నాను. నువ్వు కోత్త జీవితం ప్రారంభించబోతున్నావు కదా. కనీసం నీ పాత పాపలను కడుక్కో. అంటూ కృతితో ధనుష్ చెప్పే డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమాకు హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథను అందిస్తుండగా.. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. భుషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332